న
వ
ల

# రామాయణం మామయ్య

(ది హిట్లర్)



డా॥ మంథా భానుమతి

# రచయిత్రి పరిచయం



| | | |
|---|---|---|
| పుట్టిన తేది | : | 11-01-1946 |
| జన్మస్థలం | : | అమలాపురం |
| | | తూర్పుగోదావరి జిల్లా, (ఆం.ప్ర.) |
| తల్లిదండ్రులు | : | శ్రీమతి వడ్లమాని సుభద్ర |
| | : | శ్రీ వడ్లమాని సత్యనారాయణ మూర్తి |
| వివాహం | : | 1965లో శ్రీమంథా రామారావుగారితో. శ్రీవారు ఏ.పీ.జెన్‌కోలో సూపరింటెండెంట్ ఇంజనీరుగా 2000 సం.లో పదవీ విరమణ. |
| | | ఇద్దరు అబ్బాయిలు - విదేశాల్లో స్థిరపడ్డారు. |
| చదువు | : | ఎమ్మెస్సీ, పిహెచ్.డి (ఉస్మానియా), పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కర్నాటక సంగీతంలో డిప్లొమా. |
| వృత్తి | : | ప్రభుత్వ సిటీ కళాశాలలో రసాయన శాస్త్ర బోధకురాలుగా 2000సం॥లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ. |
| ప్రవృత్తి | : | సంగీత సాహిత్యాలు. |
| రచనలు | : | 1993లో తొలి కథానిక ఆంధ్రప్రభ వార పత్రికలో ప్రచురితం. ఇప్పటివరకూ పది నవలలూ, పాతిక కథానికలు రాశారు. కొన్నిటికి బహుమతులు లభించాయి. |
| చిరునామా | : | 102, పినకిల్ ప్రైడ్, ఉమానగర్, బేగంపేట్, హైదరాబాదు-500 016, ఫోన్: 040-2341 4363 E-mail: bhanuramarao@gmail.com |

# రామాయణం మామయ్య

(ది హిట్లర్)

నవల

డా॥ మంథా భానుమతి

మంథా పబ్లికేషన్స్
హైదరాబాద్

# *Ramayanam Mamaiah*

*(The Hitler)*

A Novel

By **Dr. Mantha Bhanumathi**

© Dr. Mantha Bhanumathi

*First Edition* : 2011

*Price* : Rs. **100/-**

*For Copies* :

All leading Bookshops

&

Dr. M. Bhanumathi

Email : bhanuramarao@gmail.com

*Book Production* :

**T. Muralidhar Gowd**

93931 76552

*Cover Design* :

**Karunakar**

*Typesetting* :

**K.B.T. Kondaiah**

*Published by* :

**Mantha Publications**

102, Pinakil Pride

Umanagar, Begumpet

Hyderabad - 500 016

Ph: 040-23414363

*Printed at :*

**Karshak Art Printers**

(*Multicolour Printers & Designers*)

40-APHB, Vidyanagar, Hyderabad - 500 044

Ph : 040-2761 8261

# అంకితం



విద్యాదాత, మానవతావాది, మా శ్రీవారి మామయ్య
**కీ॥శే॥ శిష్టా సూర్యనారాయణ** గారికి భక్తితో...

**– భానుమతి**

"ఏరా! సత్తిపండూ! బస్సు వెళ్లిపోతే మళ్లీ అరగంటక్కానీ రాదు. ఇంకో రేవు దాటి  వెళ్లాలి. కదలవేం?"

సత్యం గుడ్లు మిటకరిస్తూండిపోయాడు.

"ఓహో! అదా సంగతి. ఇవిగో చిల్లర డబ్బులు. పొట్లం కట్టించుకునొచ్చేయ్. నేను బస్సందుకుంటా. నీ బట్టలున్న ట్రంకు పెట్టి కూలాడు పట్టుకుపోతున్నాడు" పార్వతి పరుగెడుతున్నట్లుగా నడుస్తూ వెళ్లింది.

సత్యం పుణుకులు కట్టించుకుని, పరుగెత్తుకుంటూ బస్టాండు దగ్గరికి వెళ్లి ఒక్క ఎగురులో బస్సులో పడ్డాడు. వెంటనే 'పాంయ్ పోయ్'మని హారన్ వేసుకుంటూ బస్సు బయల్దేరింది.

"పుణుకులు భలే ఉన్నాయి. పైన కరకర్లాడుతూ లోపల మెత్తగా వెన్నలా... మనింట్లో ఇలా ఎందుకుండవమ్మా?" కొన్ని పుణుకులు పార్వతి చేతిలో పెట్టి అడిగాడు సత్యం.

"కుంపటి మంటకీ, పెద్దపొయ్యి మంటకీ తేడా ఉండదురా! పైగా వాళ్ళు పెసల్ని తొక్కు కూడా పిండి అయిపోయేలా రుబ్బుతారు" వద్దు వద్దంటూనే పుణుకులు నములుతూ అంది పార్వతి.

ఒక్కసారి ఎర్రదుమ్ము లేచింది. కళ్లు విప్పార్చుకుని తింటున్నాడేమో... రెండు కళ్లల్లో బోలెడు దుమ్ముపడింది. పైగా పేచీ పెట్టి కిటికీ పక్కనే కూర్చున్నాడు కదా! కిటికీ మూయడానికి పార్వతి లేచింది. ఒక్కంగుళం కూడా కదల్లేదు. కండక్టరు వచ్చి దించాడు.

సత్యం మొహం తుడిచి, కళ్లల్లో దుమ్ము తీసింది అమ్మ. అలాగే కళ్లు నీళ్ళు కార్చుకుంటూ మధ్య మధ్యలో సీట్లోంచి అంతెత్తున ఎగిరి పడ్తూ... పుణుకులు ఎక్కడైపోతాయో అని కొంచెం కొంచెం కొరుకుతూ... కళ్లు సగం మూసి ముందు కిటికీ లోంచి చూస్తూ... ఎలాగో బస్సు ప్రయాణం అయిందనిపించాడు.

దొడ్డార్రేవు దాటి, జట్కా ఎక్కి అగ్రహారం చేరారు.

"గోదావరి అంత ఉధృతంగా లేదురా. నయం. అందుకే నావ అంత మరీ ఊగకుండా వచ్చేసింది" భయం వేసి, అమ్మ కొంగు గట్టిగా పట్టుకున్న సత్యంతో అంది పార్వతి.

“వెర్రి నాగన్నా! నే ఉన్నా కదా! ఏం భయం లేదురా” సత్యాన్ని దగ్గరగా లాక్కుని పడవలో ఉన్నంత సేపూ ధైర్యం చెప్తూనే ఉంది.

జట్కావాడు తెలుసున్నవాడే. “ఏరా అబ్బులూ! గుర్రం కొత్తదా?”

“అవునమ్మాయిగారూ! నెల్లాళ్లైంది. ఏటి బాగున్నారా? అబ్బాయిగోర్ని ఇక్కడుంచేత్తారా?” ట్రంకు, జట్కా కింది తోట్లో పడేసి, సత్యాన్ని ఎత్తి జట్కాలో కూర్చోపెట్టి, ముక్కాలిపీట మీంచి కాలుపెట్టి పార్వతి ఎక్కాక ముందు నుంచి ఎక్కి కొరడా ఝుళిపించాడు, “హెయ్, హెయ్” అంటూ.

సత్యానికి ఇదే అర్థం కాదు. పార్వతి, అబ్బులు ఇంచుమించు ఒకే ఈడు వాళ్లట. ఒకళ్లు ‘ఏరా’ అంటే, ఒకళ్లు ‘అమ్మాయిగారూ’ అంటారు.

“పక్కనున్న తాడుని గట్టిగా పట్టుకోండబ్బాయిగారూ!” అబ్బులు చక్రంలో కొరడా కర్రని పెట్టి అన్నాడు. బండి టకటక చప్పుడు చేసుకుంటూ పైడితల్లి గుడి దగ్గర ఆగింది. గుడి దాటగానే రామాయణం మామయ్య ఇల్లు.

రామాయణం మామయ్యింటి ముందు రెండు అరుగులుంటాయి. వాటికీ గుర్రం తలకాయ చెక్కి ఉంటుంది. వచ్చినప్పుడల్లా సత్యం దాన్నోట్లో చెయ్యి పెట్టి స్వారీ చేస్తూ రాజకుమారుడిలా ఊహాలోకంలో తేలిపోతూ ఉండేవాడు.

గుర్రం అరుగు దగ్గర నించోగానే సత్యానికి అదే గుర్తుకొచ్చింది. అనుకోకుండానే ఫక్కుమని నవ్వేశాడు. అదిగో! అప్పుడే సరిగ్గా వచ్చాడు రామాయణం మామయ్య. పార్వతి అప్పటికే లోపలికి వెళ్లిపోయింది. పార్వతి సంచీనీ, సత్యం ట్రంకునీ అరుగుమీద పెట్టి అబ్బులు ఎప్పుడో జారుకున్నాడు.

“ఏరోయ్! అక్కడే ఆగిపోయావు. లోపలికి దయచేయి” అగ్రహారం అంతా వినిపించేలా గంభీరమైన కంఠంతో అన్నాడు రామాయణం మామయ్య.

‘ఇంత పిట్టలా ఉంటాడు... అంత బండ గొంతేటో’ సత్యం మనసులో అనుకుంటూ ముఖం ముడుచుకుని అలాగే నించున్నాడు.

“నీక్కాదా చెప్పేది. బాగానే ఉంది వేషం” సత్యాన్ని ఎగాదిగా చూస్తూ అన్నాడు రామామయ్య.

‘రామాయణం’ అని పూర్తిగా పలకలేక సత్యమే పెట్టాడు ‘రామామయ్య’ అనే పేరు. అప్పట్నుంచీ పిల్లలు అందరూ అలాగే పిలవసాగారు. ‘సగం అందుకే కోపం నేనంటే’ అనుకుంటాడు సత్యం.

మామయ్య మాటలకొక్కసారి తనకేసి చూసుకున్నాడు సత్యం. గళ్లచొక్కాలోని తెలుపుగళ్లన్నీ ఎర్రమట్టితో అలుక్కుపోయాయి. సగం చొక్కా లాగులో, సగం బయట. నల్లపాంటు బూడిద పూసినట్లయిపోయింది. ఇక బాటా సాండల్స్... బురద, దుమ్ము కలగలసి పూత పూసినట్లుగా అయిపోయాయి. ఈదురుగాలికి జుట్టంతా అడ్డదిడ్డంగా రేగిపోయింది. కళ్లు... దుమ్ము పడి ఎర్రగా అయిపోయాయి. ‘నిజవే. లాంచీల దగ్గర అడుక్కునేవాడిలా ఉన్నాను’ అనుకున్నాడు సత్యం.

మరింత బెదురుతో తల భూమిలోకి వంచేశాడు.

“సర్సరే. గంతలోంచి పెరట్లోకి వెళ్లి, నూతి దగ్గర నీళ్లోసుకుని లోపలికి వెళ్లు. అన్నట్టొరేయ్... ఆ సాండల్స్ కడిగి ఆరబెట్టి అత్తయ్యకియ్యి. నా గదిలో దాస్తుంది. ఇక్కడ చెప్పులూ, బూట్లు పనికిరావు”.

మామయ్య మాటలకి నిలువుగా, అడ్డంగా తలూపి గంతలోకి నడిచాడు సత్యం.

‘ఇంకా గుమ్మంలోకి అడుగెట్టలేదు. అప్పుడే మొదలెట్టాడు. ఆరేళ్లు ఇక్కడెలా ఉండాలో... కొడ్తాట్ట కూడాను’ సత్యానికి ఒక్కసారి దుఃఖం పొంగుకొచ్చింది. బైటికొచ్చిన చొక్కా చివరతో కళ్లు తుడుచుకుంటూ పెరట్లోకి వెళ్లాడు.

“అయ్యో! సత్తిపండూ! ఏవయిందిరా? ఎందుకేడుస్తున్నావు?” లక్ష్మత్తయ్య గొంతు వినగానే మరింత ఎక్కువైంది ఏడ్పు.

మామయ్యది ఎంత బర్రెగొంతో... అత్తయ్యది అంత మెత్తగా ఉంటుంది. మాట్లాడుతుంటే పాట పాడుతున్నట్లే ఉంటుంది.

“నిన్నటిన్నుంచి అలాగే ఉన్నాడు లక్ష్మీ! మమ్మల్నొదిలి ఉండాలని బెంగో ఏమిటో?” అప్పటికే నీళ్లు పోసుకుని తడి చీర చుట్టబెట్టుకుని ఇంట్లో కెళ్తూ అంది పార్వతి.

అయోమయంగా చూసింది లక్ష్మి.

"అదేవిటే! తమ్ముడు నీతో ఏవీ చెప్పలేదా?"

తల అడ్డంగా తిప్పింది. "అదే... మీ అన్నయ్యగారికి అస్తమానమూ ట్రాన్స్‌ఫర్లు. అసలే సత్యానికి ఒక ఏడాది చదువుపోయింది. ఇక్కడ ఉంచుకుని ఫస్టుఫారంలో చేర్పిద్దామన్నాడు తమ్ముడు" పార్వతి మొహమాటంగా అంది.

"ఫర్వాలేదొదినా! నాకలవాటే. నాతో ఎప్పుడు చెప్పారు కనుక. దేవుడు నాకెలాగా పిల్లల్నివ్వలేదు. వీళ్లందరికీ చేస్తే వచ్చే జన్మలోనైనా ఇస్తాడేమో" లక్ష్మికేసి జాలిగా చూసింది పార్వతి.

"ఒకళ్లకొకళ్లు ఎక్కువైన కొద్దీ ఎంత పనో నాకు తెలుసు లక్ష్మీ. అందులో మొగవెధవలు. చేతికింద పనందుకోడానికి ఎవరూ ఉండరు. కానీ నేను మాత్రం ఏం చేయను? సత్తిపండు రోడ్లట్టుకు తిరిగి ఎందుకూ పనికిరాకుండా పోతున్నాడు" పార్వతి బాధగా అంది.

"అయ్యయ్యో! వదినా... తడిబట్ట ఒంటిమీదే ఆరిపోతోంది. పడిశం పట్టిందంటే పది రోజులు బాధపడాలి. లోపలికి వెళ్లండి. నాకేం ఫరవాలేదు. ఇంకో నలభై యేళ్లు ఈదేయగల్ను" మరదల్ని అభిమానంగా చూస్తూ లోపలికి వెళ్లింది పార్వతి.

"గోలెంలో నీళ్లతో శుభ్భరంగా నెత్తిమీంచి పోసుకోరా సత్తిపండూ. ఇదిగో సబ్బుముక్క. జాగ్రత్తగా తోముకుని మళ్లీ నాకిచ్చేయ్. నీళ్లోసుకోవడం వచ్చా?" చేదతో నీళ్లు తోడి గోలెంలో నింపుతూ అంది లక్ష్మి.

వచ్చున్నట్లుగా తలూపి, 'రేపట్నుంచీ అత్తయ్యకి నీళ్లు తోడి పెట్టాలి' అనుకున్నాడు సత్యం.

✧ ✧ ✧

తెల్లటి లాల్చీ పైజామా వేసుకుని మండువాలోకి వచ్చాడు సత్యం. విప్పేసిన బట్టలు ఉతికి ఆరేసి, వాడి పెట్టెని మండువాలో ఓ పక్కగా పెట్టింది పార్వతి. అప్పటికే అక్కడ అయిదు పెట్టెలున్నాయి. అన్నీ వరుసగా సర్ది వంటింట్లోకి వెళ్లింది.

ఆ వేళ ఆదివారం. మండువాలో వెలుతురు బాగా పడే చోట చాపమీద శివుడన్నయ్య పక్కన ముగ్గురు కూర్చుని చదువుతున్నారు.

# రామాయణం మామయ్య (ది హిట్లర్)

1954-64... సత్యం, అమ్మ చిటికిన వేలు పట్టుకుని గుర్రం అరుగు దగ్గర నిలబడిపోయాడు, అగ్రహారంలో రామాయణం మామయ్య ఇంటిముందు.

నల్ల పాంటు, ఎర్రగళ్ల తెల్ల చొక్కా టక్ చేసుకుని, కాళ్లకి సాక్స్, బాటా శాండల్ బెల్టు జోళ్లు... ఎంతో ఉత్సాహంగా బస్సెక్కాడు... తెల్లారకట్లే, వాళ్ల అమ్మతో కూడా.

సత్యం వాళ్ల నాన్నగారు, సుందరంగారు రెవెన్యూ ఇన్‌స్పెక్టరు. ప్రతి ఆర్నెల్లకీ బదిలీ. ఇద్దరు జవాన్లు వచ్చి గబగబా సామాన్లు సర్ది బస్సెక్కించేస్తారు. సత్యానికి ఒక అన్న, ఇద్దరక్కలు. అన్న, శివుడు రామాయణం మామయ్య దగ్గరే అయిదేళ్ళ నుంచీ ఉంటున్నాడు. అక్కలిద్దరికీ పెళ్లిళ్లయిపోయాయి.

కొత్త ఊర్లో దిగగానే ఇల్లు దొరికిందా సరే... లేకపోతే సత్రంలో మకాం. సత్యం వీధిలోకి వెళ్లి కొత్త స్నేహితుల్ని వెతుక్కుని, వాళ్లతో గోళీలు, బచ్చాలు, బిళ్లంగోడు... ఆటలాడ్డం అయ్యేసరికి వాళ్ల అమ్మ పార్వతి రెండు కుంపట్లలో బొగ్గు లేసి వంట చేసేసేది. కష్టపడి వెతగ్గా దొరికిన ప్రైవేటు మాస్టర్ని ముప్పుతిప్పలూ పెట్టేవాడు సత్యం. అయినా ఎలాగో అయిదో తరగతి పుస్తకం బుర్రకెక్కించారు మాస్టర్లు.

భీంవరంలో దిగి అంతా సర్దుకున్నాక పురిటికొచ్చిన పెద్ద కూతురు కాముడ్ని జాగ్రత్తగా ఉండమని చెప్పి, సత్యాన్ని తీసుకుని రామాయణం మామయ్య ఇంటికి బయల్దేరింది పార్వతి. పార్వతి తమ్ముడే రామాయణం మామయ్య.

నర్సాపురం దగ్గరలో గోదారి దాటి 'సఖినేటిపల్లి' వచ్చారు. అక్కడ పాకలో పుణుకులు వేస్తున్నారు. సత్యం కాళ్లు పాక దగ్గర నేలకతుక్కుపోయాయి. చూసుకోకుండా ముందుకెళ్లిన పార్వతి వెనక్కి వచ్చింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1716**

* * *